పత్రికా ప్రకటన-1

# లాసన్స్ బే పార్క్ పనులు సత్వరం పూర్తి చేయండి

**– కమిషనర్ హరినారాయణన్**

- పార్కును మరింత సుందరంగా, ఆహ్లాదంగా తీర్చిదిద్దండి
- నెలరోజుల్లో పార్కు ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు
- పిల్లల ఆటస్థలం, మరింత పచ్చదనం పెంపొందించండి
- అందరినీ ఆకట్టుకునే తరహాలో అభివృద్ధి చేయండి

**విశాఖపట్నం, అక్టోబర్ 27**: లాసన్స్ బే పార్క్ పనులను సత్వరం పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. గురువారం క్షేత్ర పర్యటనలో భాగంగా లాసన్స్‌బే పార్కును, పై వంతెన దిగువ భాగంలో సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పార్కును మరింత సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. అన్ని పనులను నెలరోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. పిల్లలను ఆకర్షించే ఆట వస్తువులను పెంచడం ద్వారా ఆటస్థలం గుర్తింపు పొందేలా రూపొందించాలని సూచించారు. నీడనిచ్చే చెట్లతో బాటు సుందరీకరణకు సంబంధించిన క్రోటన్లు, మొక్కలను వినియోగించాలని పేర్కొన్నారు. ప్రశాంతమైన తీర ప్రాంతం, అందమైన పార్కు, అన్ని వయస్సులవారికి, అన్ని తరగతుల వారికి ఉపయోగకరంగా పార్కును అభివృద్ధి చేయాలని ఇఇ సుధాకర్‌ను ఆదేశించారు.

**పై వంతెన దిగువ భాగాన్ని సుందరీకరించండి**

అశీలుమెట్ట వేమన మందిరం నుండి దొండపర్తి కూడలి వరకు పై వంతెన దిగువభాగాన్ని సుందరీకరించిన పనులను కమిషనర్ గురువారం పరిశీలించారు. సుందరీకరణలో ఏర్పాటు చేసిన మొక్కలు అందంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసిన మొక్కలు, కార్పెట్ గ్రాస్‌ను ఎవరూ పాడు చేయకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా పై వంతెన స్తంభాలను ఆధునికమైన డిజైన్లతో పెయింటింగ్స్‌ని నమూనా రూపొందించి ఖరారు చేసుకోవాలని, వీలైనంత త్వరగా పై వంతెన స్తంభాలు, సుందరీకరణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తేవాలని పేర్కొన్నారు.

అవసరమైన చోట సైనేజీ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆసక్తి కలిగిన వారెవరైనా ముందుకు వచ్చి సుందరీకరణ పనులను మెయింటెనెన్స్ చేసుకోవడానికి అవకాశం కల్పించనున్నట్లు వివరించారు.

విశాఖ నగరం సుందరీకరణ, పచ్చదనం, స్వచ్ఛత విషయంలో మరిన్ని పనులు చేపట్టనుందని పేర్కొన్నారు.

పర్యటనలో ఇఇ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**– పౌర సంబంధాల అధికారి**